

# పరం

బి.పి.కరుణాకర్

కథ

"కూర్చోండి" అన్నాను.

శేషగిరి బల్లకు దగ్గరగా కుర్చీ లాక్కుని కూర్చున్నాడు. అతని ముఖం కోపంతో, బాధతో గూడు కట్టుకుని ఉంది. అతని భార్య సుజాత కూర్చోడానికి తటపటాయిస్తుంటే, "కూర్చోమ్మా" అన్నాను నా చేయి కుర్చీ వంక చూపుతూ. అతని పక్కనే ఉన్న కుర్చీ వదిలి దాని పక్కన ఉన్న కుర్చీలో కూర్చుంది. తల దువ్వుకోలేదు. జుట్టు చిందర వందరగా ఉంది. ఉంగరాల జుట్టు చివర రబ్బరు బేండ్ పెట్టుకున్నట్టుంది. ఆమె ముఖం వాచి ఉంది. మా ఇంటికి వచ్చేముందు ఏడ్చినట్టుందనుకుంటాను, కళ్లు ఎఱ్రగా ఉన్నాయి.

వాళ్లు నాకు గత ఆరు సంవత్సరాల పయిగా తెలుసు. అతనికి ముప్పయి సంవత్సరాలుంటాయి. ఆమెకు ఇరవయి అయిదు సంవత్సరాలకన్నా ఎక్కువ ఉండవు. చూడడానికి ఇంకా చిన్న వయసురాలిలా కనిపిస్తుంది. మునుపటికన్నా మనిషి కాస్త నునుపు తేలింది. అతను మా కంపెనీ కేంటిన్‌లో వర్కరుగా పని చేస్తున్నాడు. వంటలు బాగా చేస్తాడు. మా ఇంట్లో ఏ పండగయినా పబ్బానికయినా అతన్నే పిలుస్తుంటాను. లోగడ మా టౌన్‌షిప్ దగ్గర్లో ఇల్లు అద్దెకు తీసుకుని ఉండేవాడు. గత మూడు సంవత్సరాల నుండి వాళ్ల ఆఫీసరు ఇంట్లో సబ్‌లెట్‌కు ఉంటున్నాడు. వాళ్లకు అయిదు సంవత్సరాల కొడుకు. స్కూల్లో చేర్పించాడనుకుంటాను.

"టీ తాగుతారా, కాఫీ తాగుతారా?" అడిగాను.

"ఏం వద్దండీ" అన్నాడు.

ఏదీ తీసుకునే మూడ్‌లో ఉన్నట్టు లేరు.

సుజాత వంక చూశాను. సుజాత తల అడ్డంగా ఆడించింది. చెంపలు ఎఱ్రగా కమిలిపోయి ఉన్నాయి. చూసుకుందో, లేదో చెవికి ఒక దుద్దే ఉంది. రెండోది పోయిందో పెట్టుకోవడం మర్చిపోయిందో? ఆ మాటే అంటే తడుముకుని, "ఇంట్లో పడిపోయి ఉండాలి" అంది. రెండోది కూడా తీసేసి కుడి అరచేతిలో పెట్టుకుంది.

అంతలో మా పనిమనిషి ట్రేలో మూడు గ్లాసుల మంచినీళ్లు, మూడు కప్పుల్లో టీ తీసుకువచ్చి మా ముందుంచి ఖాళీ ట్రే తీసుకువెళ్లిపోయింది. సాయంత్రం ఆరయి ఉంటుంది. ఎండాకాలం కాకపోయినా గది వేడిగా ఉంది. పంకా తిరుగుతున్నా ఉక్కగా ఉంది.

"తీసుకోండి" అన్నాను.

“మీకు ఇబ్బంది కలిగిస్తున్నాం” అన్నాడు.

“అదేంలేదు. చాలా రోజుల తర్వాత వచ్చారు. ఏమ్మా మీ ఇంటికి వస్తే నాకు టీ అయినా ఇవ్వరా?” ఆమెను చూస్తూ అన్నాను. ఆమె ఆకర్షణీయంగా ఉంటుంది. ఆమె నవ్వి ఊరుకుంది. నీళ్లు తాగి కప్పు చేతిలోకి తీసుకున్నాను.

“ఎందుకు ఇవ్వం సార్? మీరు మాలాటి పేదవాళ్లింటికి ఎందుకొస్తారు?” అన్నాడు.

“మీరు పిలిస్తే ఎందుకు రాను?”

వాళ్లకేదో సమస్య ఎదురయి నా దగ్గరకు వచ్చారు. ఆ సమస్యకు వెసులుబాటు కలిగించడానికయి అంటున్నాను. ఏడు గంటలకు నేను బయటకు వెళ్లే పని ఉంది. సుజాత కప్పు తీసుకుంటుంటే ఆమె ముఖంలోకి చూశాను. మెడ బోసిగా ఉంది. తాళిబొట్టు తాళి లేదు. రవిక పయి హుక్కు ఊడిపోయి ఉంది. సుజాత తలెత్తబోతోంటే నా చూపు ఎదురుగా ఉన్న గోడ మీదకు మరల్చాను. మూడు నెలల నుండి కేలండరు మార్చలేదు.

ఇక్కడ నన్ను ఎందుకు పెద్దమనిషిగా పరిగణించి సమస్యా పరిష్కారాల కోసం నా దగ్గరకు వస్తుంటారో నాకు ఆశ్చర్యం కలిగించే విషయం. మంచి మనిషినేం కాను. ఏ విషయంలోనూ సలహాలు, తీర్పు ఇచ్చేంత అర్హత నాకు లేదు. ప్రయివేటుగా లా చేయడం వలన నా మీద నమ్మకంతో వచ్చినవాళ్లను నిరాశ పరచడం ఇష్టంలేక ఏం చేస్తే, ఎలా చేస్తే బావుంటుందో చెబుతాను. నేను బాగా, ఎక్కువ మందిలో గమనించిందేమిటంటే నూటికి తొంబయి మందికి పయిగా నిజాన్ని నొక్కేస్తుంటారు. మరికొంత మంది తమ నిశ్చయాలకు ఆమోదముద్ర కోసం వస్తారు. చివరకు ఏం జరిగిందీ తమంట తాము వచ్చి చెప్పినవాళ్లు చాలా తక్కువ.

దీర్ఘంగా నిట్టూర్చి బల్ల సొరుగు లోంచి సిగరెట్ పేకట్ బయటకు తీసి తెరిచాను. అందులో మూడు సిగరెట్లు ఉన్నాయి. ఒకటి తీసి వెలిగించాను. అగ్గిపుల్ల యాష్ ట్రేలో పడేస్తూ, “కాపరం చేయడం ఇష్టం లేదనగానే విడాకులు ఇవ్వరు. కారణాలు అడుగుతారు. రుజువులు చూపించమంటారు. పొరపొచ్చలు దాదాపు ప్రతి కుటుంబంలో ఉంటాయి. పొట్లాడుకుంటే వారం మాట్లాడుకోరు. రెండు వారాలు మాట్లాడుకోరు. మహా అయితే నెలా, రెండు నెలలు బిగదీసుకుని ఉండి చివరకు ఏకమయిపోతారు” అన్నాను.

టీ తాగడం ముగించాక, “ఇప్పుడు చెప్పండి” అన్నాను.

“మేమిద్దరం కలిసి ఉండలేమండీ... విడాకులు తీసుకుందామనుకుంటున్నాం...” అన్నాడు బాధగా. ఈ మాటలు అంటున్నప్పుడు అతని కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

సుజాత ముఖంలోకి చూశాను. ఖాళీ కప్పును బల్ల మీద అటూ ఇటూ తిప్పుతోంది. ఆమె ముఖంలో ఎటువంటి భావం నాకు అందడం లేదు.

“ఎందుకు?” అడిగాను.

ఎవరి నుండి జవాబు రాలేదు.

“ఏమయింది?”

జేబులోంచి రుమాలు తీసి కన్నీళ్లు తుడుచుకుంటూ, “నేను దీనితో సంసారం చేయనుగాక చేయను. దీన్ని చూస్తుంటే అసహ్యం వేస్తోంది. నన్నింత క్షోభకు గురి చేస్తుందనుకోలేదు” అన్నాడు ఉద్వేగంగా.



దీర్ఘంగా నిట్టూర్చి బల్ల సొరుగులోంచి సిగరెట్ పేకట్ బయటకు తీసి తెరిచాను. అందులో మూడు సిగరెట్లు ఉన్నాయి. ఒకటి తీసి వెలిగించాను. అగ్గిపుల్ల యాష్ ట్రేలో పడేస్తూ, “కాపరం చేయడం ఇష్టం లేదనగానే విడాకులు ఇవ్వరు. కారణాలు అడుగుతారు. రుజువులు చూపించమంటారు. పొరపొచ్చలు దాదాపు ప్రతి కుటుంబంలో ఉంటాయి. పొట్లాడుకుంటే వారం మాట్లాడుకోరు. రెండు వారాలు మాట్లాడుకోరు. మహా అయితే నెలా, రెండు నెలలు బిగదీసుకుని ఉండి చివరకు ఏకమయిపోతారు” అన్నాను.

“ఇదేం చిన్న విషయం కాదండీ”

“చెప్పు, ఏమయింది?”

“నేను డ్యూటీ నుండి ఇంటికి తిరిగి రాగానే సుజాత మంచం మీద ఏడుస్తూ కూర్చుని ఉంది.

కారణం ఏమిటని అడిగితే మా ఆఫీసరు, అదే పురుషోత్తంగాడు ఈ సాయంత్రం ఆఫీసు నుండి త్వరగా వచ్చి చొరవగా మా ఇంట్లోకి వచ్చి నా భార్యను బలవంతం చేయబోయాడు. సుజాత ఎదురు తిరిగేసరికి వెళ్లిపోయాడు. దొరుకుతాడని వెంటనే వాడి కోసం వెతికాను. తలుపుకు తాళం వేసుకుని ఎటో వెళ్లిపోయాడు. దొరికి ఉంటేనా..."

"ఇంట్లో అతనొక్కడే ఉంటాడా?"

"ఒక్కడే ఉంటాడు. అతని భార్య పిల్లలు సిద్దిపేటలో ఉంటారు. ఆమె అక్కడ లెక్చరరుగా పని చేస్తోంది. పిల్లలక్కడే చదువుకుంటున్నారు. ఏడు వారానికోసారి అక్కడకు వెళ్లి వస్తుంటాడు. కాలేజీ సెలవుల్లో ఆమె పిల్లలు ఇక్కడకు వస్తుంటారు".

"ఎప్పటినుండి అతని ఇంట్లో ఉంటున్నారు?"

చెప్పాడు.

"మీకతను బంధువా?"

"దూరపు బంధువు అవుతాడు. సుజాతకు వరస కూడా కాడు".



"పురుషోత్తం నిన్ను బలవంతం చేయబోయాడా, చేశాడా?"
తల వంచుకుని కొద్దిసేపు మవునంగా ఉండి, "చేశాడు" అని తలెత్తి "ఈ సంగతి ఆయనకు చెప్పొద్దు" అంది. ఆ మాటలో నాకు ఏమాత్రం భయం కనిపించలేదు.
"నన్ను నమ్ము. చెప్పను. ఈ మాట నువ్వు నాతో అనలేదు. నేను వినలేదు. సరేనా? ఇంకో సంగతి చెప్పు. పురుషోత్తం నిన్ను ఎప్పటినుండి బలవంతం చేస్తున్నాడు?"
"దాదాపు రెండు సంవత్సరాల నుండి" పెదాలు జారి నవ్వు రాకుండా నా కళ్లల్లోకి చూస్తూ అంది.

"మిమ్మల్ని ఏ విషయంలోనయినా ఇబ్బంది పెట్టేవాడా?"

"మునుపు ఎప్పుడూ లేదు".

"ఈ సంగతి మరెవరికయినా తెలుసా?"

"తెలియదు".

"అతన్ని పట్టుకుని కొట్టావనుకో. ఈ సంగతి అందరికీ తెలుస్తుంది. గొడవ అవుతుంది. వాడు నువ్వు కొట్టినందుకు పోలీసు కేసు పెట్టాడనుకో... ఏదయినా జరగకూడనిది జరిగి ఉంటే సాక్ష్యాధారాలు దొరికేవి. ఏం జరగనప్పుడు ఏమి దొరుకుతాయి? నువ్వే చెప్పు..." సిగరెట్ పీక యాష్ట్రేలో కుక్కాను.

అతని ఆవేశం తగ్గుముఖం పడుతోంది.

"అతను బలవంతం చేయబోయిన సంగతి సుజాత చెప్పే వరకు నీకు తెలియదు. సుజాత చెప్పి ఉండకపోతే నీకు తెలిసి ఉండేదా?"

తల అడ్డంగా ఆడించాడు.

"సుజాత నిజం చెప్పినందుకు ఆమెను కొట్టడం ఏం బావుంది, చెప్పు? సుజాత చేయని తప్పుకు కాపరం చేయను, విడాకులు తీసుకుంటాను అనడం కూడా ఏం బావుండలేదు. నీ మీద నాకున్న మంచి అభిప్రాయాన్ని తుడిపేసుకుంటున్నావు, నీ చేతులారా. ఒక్క మాట చెప్పు. సుజాత మీద నీకు అనుమానం ఉందా?"

"లేదు, ఎప్పుడూ లేదు".

"నిజంగా?"

"మా అబ్బాయి మీద ప్రమాణం చేసి చెబుతాను. లేనే లేదు" పశ్చాత్తాపపడుతున్నాడు.

"తొందరపడ్డావు".

"అవును".

"ఒక పని చేయి. పురుషోత్తం వారం పదిరోజుల పాటు మీకు కనిపించకపోవచ్చు. వీలయినంత త్వరగా అతని క్వార్టర్స్ ఖాళీ చేసి వేరే చోటకు వెళ్లిపొండి... మీ ఇద్దరూ అయిదు నిమిషాలపాటు ఇక్కడే కూర్చుని మాట్లాడుకుంటూ ఉండండి. నేను బయటకు వెళ్లి సిగరెట్లు తెచ్చుకుంటాను..." కుర్చీలోంచి లేవబోయాను.

అతను చటుక్కున లేచి, "నేను తీసుకువస్తాను. ఏ బ్రాండు?" అడిగాడు. పేకట్ చూపించాను. వద్దంటున్నా యాభయి రూపాయల నోటిచ్చి, "పేకట్ పట్రా" అన్నాను.

నా బల్లమీదున్న పేకట్‌లో మరో రెండు సిగరెట్లు ఉన్నాయి. నాకా సమయంలో సిగరెట్లు కాదు కావలసింది, సుజాతతో మాట్లాడడానికి సమయం. అతను ఉండడం వలన సుజాతతో మాట్లాడవలసినవి మాట్లాడలేకపోయాను. లేచి లయిటు వెలిగించి తిరిగి కుర్చీలో కూర్చుంటుంటే సుజాత ముందుకు వంగింది. ఆమె స్తనాలు బల్లకు వత్తుకుపోతున్నాయి. వచ్చటి శరీరం ఆమెది. "మా ఆయన మళ్లీ నా మీద చేయి చేసుకోడు కదండీ?" అడిగింది.

"చేసుకోడు. పురుషోత్తం మీద కోపాన్ని నీ మీద చూపించాడు. అంతే".

సుజాత ముఖంలో నవ్వు కదిలింది.

"ఒక్క మాట అడుగుతాను. నిజం చెప్పు" అన్నాను.

"అడగండి".

"ఏమనుకోకూడదు"

"అనుకోను"

"పురుషోత్తం నిన్ను బలవంతం చేయబోయాడా, చేశాడా?"

తల వంచుకుని కొద్దిసేపు మవునంగా ఉండి, "చేశాడు" అని తలెత్తి "ఈ సంగతి ఆయనకు చెప్పొద్దు" అంది. ఆ మాటలో నాకు ఏమాత్రం భయం కనిపించలేదు.

"నన్ను నమ్ము. చెప్పను. ఈమాట నువ్వు నాతో అనలేదు. నేను వినలేదు. సరేనా? ఇంకో సంగతి చెప్పు. పురుషోత్తం నిన్ను ఎప్పటినుండి బలవంతం చేస్తున్నాడు?"

"దాదాపు రెండు సంవత్సరాల నుండి" పెదాలు జారి నవ్వు రాకుండా నా కళ్లల్లోకి చూస్తూ అంది.

"మరి రెండు సంవత్సరాల నుండి జరుగుతోంటే మీ ఆయనకు ఎందుకు చెప్పలేదు".

"ఎప్పటికప్పుడు చెబుదామనుకుంటూనే మర్చిపోతున్నాను" నిబ్బరంగా అంది.